క్లుప్తంగా

వేడుకగా నవమి ఉత్సవాలు



రాజంపేట రూరల్: భువనగిరిపల్లిలో సరస్వతి అలంకారంలో దర్శనమిస్తున్న సీతారాములు

రాజంపేట రూరల్ : దశరథ తనయుడైన శ్రీరామచంద్రమూర్తికి 11రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే శ్రీరామనవమి వేడుకలు 2వ రోజు గురువారం పట్టణ, గ్రామ స్థాయిలో వేడుకగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా సీతారాములను భువనగిరిపల్లిలో 2వ రోజు సరస్వతి అలంకారంలో ప్రత్యేకంగా కొలువు దీర్చి అలంకరించారు.

భక్తిశ్రద్ధలతో ఊరేగింపు

సిద్ధవటం : మండల కేంద్రమైన సిద్ధవటం దిగువపేట గాంధీ వీధిలోని శ్రీ రామాలయం నుంచి బుధవారం రాత్రి సీతారాముల చిత్రపటాన్ని ఊరేగింపు కార్యక్రమాన్ని స్థానికులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. గ్రామంలోని యువకులు, పెద్దలు, మహిళలు సీతారాముల భజన పాటలు పాడుకుంటూ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి పల్లకి నివాస గృహాల గుమ్మం వద్దకు రాగానే మహిళలు స్వామి వారికి కాయా, కర్పూరాలను సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

వైభవంగా సాగుతున్న మహాభారతయజ్ఞం



శ్రీ మహాభారతయజ్ఞం ఆలపిస్తున్న భాగవతారిణి స్వర్ణలత

చిన్నమండెం : మండల పరిధిలోని కేశాపురం గ్రామం రెడ్డివారిపల్లెలో నిర్వహిస్తున్న పంచమ వేద మహాభారతం వైభవంగా సాగుతోంది. ప్రముఖ భాగవతారిణి స్వర్ణలతచే గురువారం పాండవజననం, కురుపాండవ జననం కథను ఆలపించారు. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున జనం పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక



సాయికిషోర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కాపు నాయకులు

ఓబులవారిపల్లె: మండలంలోని కొర్లకుంట పంచాయతీ చల్లెంపాలెం గ్రామానికి చెందిన కాపు నాయకులు దాదాపు 20 కుటుంబాలవారు వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ పార్టీలో చేరారు. గురువారం కొర్లకుంటలోని వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి క్యాంపు కార్యలయం లోచల్లెంపాల్లెం గ్రామస్తులు పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పసుపులేటి చెంగయ్య, కడపకోటి రమణ, కడపకోటి చరణ్ అధ్వార్యంలో దాదాపు ఇరవైకుటుంబాలకు వైఎస్సార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సవిత్రమ్మ, జరుగునారాయణ రెడ్డి, ఎంపీటీసీ వత్తలూరు రోహిణికుమార్ రెడ్డి, దుర్గప్రసాద్, కో–ఆప్షన్ మెంబర్ మౌలన, వైఎస్సార్ పార్టీ నాయకులు పసుపులేటి సుబ్బారాయుడు, కే బాల చంద్రాయుడు, కుంచం శ్రీనివాసులు , పార్టీ శంకరయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అగ్ని ప్రమాదాలపై గ్యాస్ గోడౌన్ వద్ద అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

లక్కిరెడ్డిపల్లి : గ్యాస్ సిలిండర్ ద్వారా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా బయటపడాలన్న అనే విషయంపై మండలంలోని లక్కిరెడ్డిపల్లి హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ వద్ద అగ్నిమాపక సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఐదవరోజు టౌన్ పరిధిలోని హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ వద్ద అగ్నిమాపక ఇన్‌చార్జ్ అధికారి సుదర్శన్ రెడ్డి తన సిబ్బందితో పలు విన్యాసాలు ద్వారా ప్రమాదాలు సంభవిస్తే వాటి నుండి బయటపడే విధానంపై తెలియజేశారు.

రాజంపేట రూరల్ : అగ్నిమాపకశాఖ వార్షికోత్సవాల్లో భాగంగా ఐదోరోజు గురువారం అగ్నిమాపకశాఖ అధికారి కే మాబుసుభాన్ ఆధ్వర్యంలో శ్రీసాయి తిరుమల ఫ్యూయల్ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగితే అగ్నిమాపకశాఖకు చెందిన 08565240299, 99636479554ల నెంబర్‌లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పెట్రోల్ బంక్ సిబ్బందికి, వాహనదారులకు తెలియజేశారు. అగ్నిమాపక సిబ్బంది ఎల్ఎఫ్ బీ.శివయ్య, ఎల్ఎఫ్‌బీసీఆర్ సుబ్రమణ్యం, డ్రైవర్/ఆపరేటర్‌లు డీ శివయ్య, సీ నాగూర్ బాష, ఎఫ్ఎంలు ఎస్ వెంకటసుబ్బయ్య, కే రాజేశ్వర్, హెచ్‌జీలు యు.రాజన్న, జీ.చక్రవర్తి, సీ.రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఆకేపాటి నామినేషన్



రాజంపేటలో నామినేషన్ సందర్భంగా నిర్వహించిన రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఆకేపాటి, పక్కన మేడా, గంటా, రత్నాకర్, పోలా



రాజంపేటలో జనసంద్రం మధ్య ఆకేపాటి ర్యాలీ

రాజంపేట : రాజంపేట పట్టణంలో గురువారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి నామినేషన్ వేశారు. అంతకుముందు సుమారు 20వేలమందితో భారీ ర్యాలీగా తరలివచ్చారు. తొలుత పట్టణ శివార్లలోని యల్లమ్మ గుడిలో ఆకేపాటి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈయన వెంట ఆయన సోదరుడు అనిల్‌రెడ్డి, ఆకేపాటి తనయుడు భరత్ రెడ్డి, ఏఐటీఎస్ వైస్‌చైర్మన్ చొప్పాఎల్లారెడ్డి, పట్టణ జెసీఎస్ కన్వీనరు వడ్డెరమణ,కాపునేతలు మర్రి రవి,అరిగెమణి,నడివీధిసుధాకర్ వివిధ మండలాలకు చెందిన ముఖ్యులున్నారు. యల్లమ్మ దీవెనలతో సబ్‌కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీకి ఆకేపాటి శ్రీకారం చుట్టారు. దారిపొడవునా గజమాలలతో, పుష్పాభిషేకాలతో ఘనస్వాగతం పలికారు.

హోరెత్తిన జై జగన్ నినాదాలు...

ఆకేపాటి నామినేషన్ కార్యక్రమంలో చేపట్టిన ర్యాలీలో జై జగన్, జై అమరన్న అంటూ నినాదాలతో పట్టణం హోరెత్తిపోయింది. ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణంగా అశ్వాలసందడి, డప్పుల మోత, మరో వైపు బాణసంచాల శబ్దాలతో..వైఎస్సార్‌సీపీ జెండాలను చేతపట్టుకొని యువత బైక్‌ర్యాలీ, మహిళలు ఉత్సాహం ఉరకలేసింది. ర్యాలీ వాహనంలో ఎంపీ మేడా రఘునాథరెడ్డి,కడప మేయరు సురేష్‌బాబు, నార్త్ అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రతినిధి పందుగాయలరత్నాకర్, నందలూరు ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర అధికారప్రతినిధి రమేష్‌రెడ్డి. పార్లమెంటరీ నేత గంటా నరహరి, మున్సిపాలిటీ చైర్మన్ పోలా శ్రీనువాసులరెడ్డి, నందలూరు ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు మేడా మధుసూదన్‌రెడ్డి, నాయకులు పీసీ యోగీశ్వరరెడ్డి, గడికోటసుబ్బారెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, భూమనశంకర్‌రెడ్డి, తంబెళ్ల వేణుగోపాల్‌రెడ్డి, సానా సుధాకర్‌రెడ్డి, మిరయాలసురేఖతోపాటు పలువురు నాయకులు, ఆరుమండలాల పార్టీ కన్వీనర్లు, బూత్ కమిటిసభ్యులు, మహిళనేతలు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ చైతన్య ఆధ్వర్యంలో గట్టిబందోబస్తు..

రాజంపేట సబ్‌కలెక్టరేట్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ చైతన్య ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును నిర్వహించారు. సీఐ మద్దయ్య ఆచారి, మంజూనాథరెడ్డి 200మీటర్ల దూరం నుంచి ఎన్నికల నిబంధనలను అమలుచేసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఎస్‌ఐలు వెంకటేశ్వర్లు, మోహన్‌గౌడ్, అబ్దుల్‌జహీర్ సాయుధ బలగాలు పాల్గొన్నాయి.

వీరబల్లె (రాయచోటి టౌన్) : రాజంపేట వైఎస్సార్ సీపీ అంసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్‌కు వీరబల్లె మండలం నుంచి గాలివీటి సోదరుల ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. మాజీ ఎంపీపీ గాలివీటి విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి, రాజంపేట వైఎస్సార్ సీపీ నాయకుడు మదన్ రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి ఆధ్వర్యంలో భారీ జనసందోహంతో తరలి వెళ్లారు.

సిద్ధవటం : రాజంపేట వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సిద్ధవటం మండలం నుంచి వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకరక్తలు గురువారం రాజంపేటకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి మాట్లాడుతూ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి నామినేషన్ వేసేందుకు భారీ ర్యాలీతో వెళ్లామన్నారు.

నందలూరు (రాజంపేట): ఆకేపాటి అమరనాథరెడ్డి నామినేషన్‌కు గురువారం మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ నుంచి ఆనాల మధుయాదవ్, పల్లె గ్రీష్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది వైఎస్సార్ సీపీ నాయకులు రాజంపేటకు తరలివెళ్లారు. అలాగే చెన్నయ్యగారిపల్లి నుండి ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 300 మంది, పాటూరు గ్రామ పంచాయతీ నుంచి సర్పంచ్ అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రమేష్ రెడ్డిల ఆధ్వర్యంలో సుమారు 300 మంది, అలాగే నందలూరు, ఆడపూరు, నల్ల తిమ్మయ్యగారిపల్లి, చెన్నయ్యగారిపల్లి, లేబాక, పొత్తపి గ్రామ పంచాయతీ నుండి ఆకేపాటి నామినేషన్‌కు పెద్దఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.

పెనగలూరు (ఓబులవారిపల్లె) : రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గానికి వైఎస్సార్ సీపీ తరఫున ఆకేపాటి అమరనాథరెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పెనగలూరు మండలం నుంచి రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. పెనగలూరు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కేతా చక్రపామి, వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు సిద్ధవరం శ్రీనివాసులు రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బండి సానా రెడ్డి, పెనగలూరు పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ దేవూరు చిన్న వెంగల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన కొరముట్ల

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు శాసన సభ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ తరఫున కొరముట్ల శ్రీనివాసులు గురువారం సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డితో కలిసి స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకముందు స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయం, చర్చి, ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశీస్సులు, కోడూరు నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులతో తొలివిడత నామినేషన్ దాఖలు చేసినట్టు తెలిపారు. త్వరలో కార్యకర్తలు, నాయకులతో కలిసి మలివిడత నామినేషన్ దాఖలు చేస్తానని వివరించారు. నియోజకవర్గంలోని ప్రజలు తనకు, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు ఆశీస్సులు అందించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని నమ్మకం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీకాని, దాని మిత్రపక్షంగాని, ఎల్లోమీడియా అంతా కలిసి ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా తిరిగి ప్రజలు ముఖ్యమంత్రిగా జగనన్ననే ఎన్నుకుంటారన్నారు. మంచి జరిగితేనే మాకు ఓటెయ్యండని సీఎం జగన్‌మోహన్ రెడ్డి చెబుతున్నారంటే ఎంత మేలు చేసిఉంటే ఇంత ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తారో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ఏపిటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి, కొరెడ్డి సిద్దయ్య, ప్రముఖ న్యాయవాది ఆర్‌సి.సురేష్‌బాబు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, సుధాకర్‌రాజు, గునిశెట్టి రమేష్, అంబటి మురళి, సుబ్బరాయుడు, శివయ్య, బండారు మల్లి, దాడిశెట్టి సిద్దు, దామర్ల సిద్దయ్య, సంతోష్, వైఎస్ కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.



వీరబల్లి: ఆకేపాటి అమరనాథరెడ్డి నామినేషన్‌కు తరలుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



రాజంపేట: ఆకేపాటి అమరనాథరెడ్డి నామినేషన్‌కు బయలుదేరుతున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు



పెనగలూరు: ఆకేపాటిని సన్మానిస్తున్న రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి



రాజంపేట రూరల్: ఆకేపాటి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఆయన వారసులు

రాబోయేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే



గాలివీడులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి



గాలివీడులో శ్రీకాంత్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

- చంద్రబాబు ఇచ్చే హామీలను నమ్మవద్దు
- ఎన్నికల ప్రచారంలో శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డి

గాలివీడు: రాబోయేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసగాడి చంద్రబాబు హామీలను నమ్మవద్దు, రాబోయేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని తెలిపారు. గత ఎన్నికల్లో డ్వాక్రా, రైతు రుణాల మాఫీ చేస్తామని బాబు అబద్ధపు హామీలను ఇచ్చారన్నారు. ప్రస్తుతం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి ప్రజలను మోసగించేందుకు కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా ప్రజలకు నెరవేర్చిందని , రాష్ట్రంలో, రాయచోటి నియోజకవర్గంలో భారీ స్థాయిలో అభివృద్ధి జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఓటరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.

గాలివీడును ఆదర్శ మండలంగా అభివృద్ధి..

మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేయడమే తన చిరకాల ఆకాంక్ష అని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో మండల కేంద్రంలో రూ.7 కోట్లతో నాలుగు రోడ్ల రహదారి, రూ.50లక్షలతో మెయిన్‌రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం, మండలంలో కోట్లాది రూపాయలతో సిమెంటు రోడ్లు, శెట్టివారిపల్లెలో పెండింగ్ రోడ్డును పూర్తి చేయడం, వెలిగల్లు నీటిని మండలానికి అందించడం, నాలుగు జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి వాటికి మౌలిక వసతులు కల్పించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు వేదమూర్తిరెడ్డి, పార్టీ కన్వీనర్ యదుభూషన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఖాదర్‌మొహిద్దీన్(ఎస్‌కే), ఉపసర్పంచ్ వెంకటరత్నం, పార్టీ కాపు నాయకుడు వేణుగోపాల్, మైనార్టీ నాయకులు నజీరుల్లా ఖాన్, మెడికల్ షాపు అమీన్, వైఎస్సార్‌సీపీ బీసీ నాయకులు చెంద్రాయుడు, క్రిష్ణ, నాగేశ్వరరావు, సచివాలయం కన్వీనర్ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగాధర్‌నాయుడు, నాగభూషణ్‌నాయుడు, వెంకటయ్య, సూరి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా శ్రీకాంత్ రెడ్డిని గెలిపించుకుందాం

లక్కిరెడ్డిపల్లి : రాయచోటిని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలంటే ఎమ్మెల్యేగా గడికోట శ్రీకాంత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన సమయం మరోమారు ఆసన్నమైందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గడికోట సుదీప్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని దప్పేపల్లి గ్రామంలో రెండవరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండవాండ్లపల్లె, వల్లూరువాండ్ల పల్లె, దప్పేపల్లె పెద్దూరు, విజయనగరం, వీరారెడ్డిగారిపల్లె, చిన్నాగిరెడ్డిగారిపల్లె, ఎస్సీ కాలనీ గ్రామాల్లో ప్రచారం చేశారు. జయచంద్రరెడ్డి, సర్పంచ్ కేశవయ్య, ప్రవీణ్ రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, సిద్దారెడ్డి, నందకుమార్ రెడ్డి, రవిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, రంగారెడ్డి, రమేష్ రెడ్డిలతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. రాయచోటి వైఎస్సార్ సీపీ అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి, రాజంపేట వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచ్ జనార్దన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు ఓబులేశు, పచ్చిపాల ధర్మారెడ్డి, పెద్దఓబులేశు, ధర్మారెడ్డి, నాగిరెడ్డి, మన్సూర్, భువన, నందా, జయచంద్ర రెడ్డి, గంగిరెడ్డి, మల్ రెడ్డి, ఓబులేశు, నాగార్జున, సుబ్బారెడ్డి, కాలేషా పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుందాం

రాయచోటి అర్బన్ : వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించడం ద్వారా జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలలిత పిలుపునిచ్చారు. గురువారం రాయచోటి మున్సిపల్ పరిధిలోని 9,10 వార్డులలో ఆమె మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, కౌన్సి లర్లతో కలసి తన భర్త శ్రీకాంత్‌రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీనేతలు, కార్యకర్తలతో కలసి ఆమె ఇంటింటికి వెళ్లి జగనన్న చేపట్టిన అభివృద్ధి పనులు, అమలుపరచిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ప్రచారంలో ఆమె వెంట వైఎస్ఆర్ సీపీ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ పర్వీన్, పట్టణ మహిళా మాజీ అధ్యక్షురాలు నాజనీన్, కౌన్సిలర్లు జానం రాధ ఎస్. జబీన్, జ్యోత్స్న, అల్తాఫ్, సాదక్అలీ, కొలిమి చాన్‌బాషా, హారూన్‌బాషా, ఈశ్వర్, వైఎస్ఆర్ సీపీ నేతలు బేపారి జబీవుల్లాఖాన్, వెంకట్రామిరెడ్డి, సయ్యద్ షబ్బీర్, జానం రవీంద్ర, రియాజుర్ రహిమాన్, బేపారి మహ్మద్‌ఖాన్, ఫయాజ్ అహమ్మద్, మయానా హబీబుల్లాఖాన్, ఆసిఫుల్లాఖాన్. అన్నా సలీం, పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేయండి

రామాపురం : వైఎస్సార్‌సీపీ రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని కల్పనాయునిచెరువులో గడికోట ప్రభాకర్‌రెడ్డి కుమారుడు కుమారస్వామిరెడ్డి తమ్ముడు సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. మండల పార్టీ కన్వీనర్ , ఎంపీపీ జనార్థన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, స్టేట్ జనరల్ సెక్రటరీ వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి, జిల్లా విభజన విభాగం అధ్యక్షులు పవన్ కుమార్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, స్టేట్ ప్రధాన కార్యదర్శి సుకుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మురళీధర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి,వైస్ ఎంపీపీ రవిశంకర్‌రెడ్డి, బాబు, గంగిరెడ్డి, సత్యనారాయణ, భక్తవత్సలరెడ్డి, ఆదిరెడ్డి, నాగేందర్‌రెడ్డి, యోగాంజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రామప్రశాంత్‌రెడ్డి, సర్పంచ్ కృష్ణయ్య, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ రాఘురామయ్య, సుబ్బయ్య, ఎంపీటీసీ మౌలా పాల్గొన్నారు.



పట్టణంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలలిత



దప్పేపల్లిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న గడికోట సుదీప్ కుమార్ రెడ్డి, ఎంపీపీ మద్దిరేవుల



ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి

ప్రచారం

సిద్ధవటం : మాచుపల్లి గ్రామంలో గురువారం అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాజంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోటపాటి సుబ్బమ్మ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాచుపల్లి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ అభివాదం చేస్తు మే నెల 13వ తేదీ జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సింహం గుర్తుకు ఓట్లు వేసి తనను గెలిపించాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకులు ఓబయ్య, లక్ష్మీ, హరిత పాల్గొన్నారు.

కొరముట్లను గెలిపించాలని ప్రచారం



ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులకు హారతిపడుతున్న మహిళలు

రైల్వేకోడూరు : రాబోయే ఎన్నికలలో కొరముట్ల శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి గ్రామాలలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి గురువారం తెలిపారు. మండలంలోని ఎస్.కొత్తపల్లిలో ముమ్మర ప్రచారం నిర్వహించి గడపగడపకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి వివరించారు. ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి, ఎమ్మెల్యేగా కొరముట్ల శ్రీనివాసులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, బీసీ నాయకులు కొరెడ్డి సిద్దయ్య, జెడ్పీటీసీ రత్నమ్మ, క్రిష్టారెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

ఓబులవారిపల్లె: మండలంలోని పెద్దఓరంపాడు పంచాయతీ, పాపిరెడ్డిపల్లి, దళితవాడ, వడ్డిపల్లి గ్రామాలలో గురువారం రాత్రి ఏపీ టీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి నాయకులతో కలిసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిన పథకాలు గురించి వివరించి వచ్చే ఎన్నికలలో మరోసారి సీఎంగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, ముక్కా శ్రీకాంత్ రెడ్డి, ముక్కా వెంకటసుబ్బారెడ్డి, పసుపులేటి సుబ్బరాయుడు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, సర్పంచ్ ఆళ్ల అపర్ణ, జరుగు నారాయణ రెడ్డి, పోలి పాపిరెడ్డి, డీఆర్‌సీసీయు మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, జిల్లా వక్ఫోర్డ్ డైరెక్టర్ సుంకేశుల రఫీ, ఎంపీటీసీలు వత్తలూరు రోహిణీ కుమార్ రెడ్డి, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.